పద్మిని పిక్చర్సు
పెంపుడు కూతురు
నిర్మాత-దర్శకుడు : బి.ఆర్.పంతులు
విజయ రిలీజ్.

.: నటీనటులు :.

యన్. టి. రామారావు, నాగనాథ్ BA. రేలంగి, రమణారెడ్డి,
బాలకృష్ణ, లంక సత్యం, బి. విశ్వనాథం, వై. వి. రాజు,
మల్లాది సత్యనారాయణ, వడ్లమాని విశ్వనాధం,
రాధాకృష్ణరెడ్డి, మిస్టర్ మద్రాస్ రాజా, కృష్ణయ్య,
లక్ష్మయ్య చౌదరి, కల్యాణం [illegible]
షావుకారు జానకి, దేవిక, రమాదేవి, కె. మాలతి,
అరుణశ్రీ మొదలగువారు.

ప్లేబాక్ :

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, పి. సుశీల,
యస్. జానకి, పి. లీల.

దర్శకుడు, నిర్మాత :

బి. ఆర్. పంతులు

ఎసోసియేట్ డైరెక్టర్స్ :

కె. సింగముత్తు, డి. దశరధరామరెడ్డి

పెంపుడు కూతురు

కథా సంగ్రహం.



తిరపతి, రఘు, తండ్రీ కొడుకులు. తల్లి సీతమ్మ. కూతురు ఉమ. తండ్రీకొడుకులకి యిద్దరికీ యిల్లుపట్టదు. వుద్యోగం, సద్యోగం లేదు. యిద్దరూ కలిసి చీట్లపేక, గుర్రపుపందాలు జోరుగా ఆడతారు. పైగా రఘు పహిల్వాన్. కుస్తీలు పడతాడు. వచ్చిన డబ్బంతా జల్సా చేసుకుంటారు. కాని యింటి సంగతే పట్టించుకోరు.

ఉమ స్కూలు టీచరు. రేడియోలో పాడుతుంది. జీతం తెచ్చి తల్లికిస్తుంది. ఆ డబ్బుతోనే తల్లి ఎలాగో సంసారం సర్దుబాటు చేస్తూ వుంటుంది.

ఆ వూళ్ళోనే దశావతారం పెద్ద ధనికుడు. ప్రైవేటు డిటెక్టివ్! ఎప్పుడూ డిటెక్టివ్ పుస్తకాలు చదువుతుంటాడు. అవే కలల్లోగూడా. అతని కుమారుడు వాసు, కుమార్తె మంజుల.

రఘు కుస్తీపోటీలలో గెలుస్తాడు. అతనికి బహుమతి యివ్వడానికి మంజులను ఆహ్వానిస్తారు. రఘు ఆమెను అవమానిస్తాడు. ఆమె కోపంతో వెళ్లిపోతుంది. తిరపతి, రఘు బహుమతిగా యిచ్చిన కప్పు అమ్ముకొని స్నేహితులకు జల్సాపార్టీ చేస్తాడు.

ఈవిషయం తెలిసి ఉమ వాళ్ళమీద కేకలేస్తుంది. కాని తల్లి చాల ఓర్పుకలది. ఆమెను శాంతపరుస్తుంది.

మంజుల నాట్యప్రదర్శనం యివ్వాలి. ప్రక్కన పాటపాడే మనిషి వూరు వెళ్ళింది. అప్పుడే రేడియోలో ఉమ పాట వింటారు. ఫోన్ చేసి ఉమను యింటికి పిలిపిస్తారు.

పార్కులో వాసు, ఉమ కలుసుకుంటారు. చిన్న తగాదావచ్చి ఉమ వాసును లెంపకాయ కొడుతుంది. తరువాత ఉమ మంజుల యింటికి వెళ్ళి, వాసు ఆమె అన్న అని తెలుసుకొని విస్తుపోతుంది. కాని మళ్ళీ రాజీపడి— ఉమ వాసు పరస్పరం ప్రేమించుకుంటారు. పెళ్ళి చేసుకోడానికికూడ నిశ్చయించుకుంటారు. దశావతారం యింట్లో



అందరూ యీ పెళ్ళికి అంగీకరిస్తారు. ఆ విషయంచెప్పి వదినను ఉడికించాలని మంజుల ఉమ యింటికి వెడుతుంది.

అక్కడ మళ్ళీ రఘు మంజులను అవమానిస్తాడు. ఉమ రఘును మందలిస్తుంది. ఉమ రఘు చెల్లెలని తెలుసుకున్న మంజుల చరచరాయింటికవస్తుంది.

ఉమ తన స్నేహితురాలిని అవమానించినందుకు అన్నమీద కేకలేసి, యింట్లోనుంచి వెళ్ళిపోతానంటుంది. తండ్రీ కొడుకులు ఆమె మాటలను లెక్క చేయక– చీట్లపేక ఆడుకోడానికి వెళ్ళిపోతారు.

ఉమ వెళ్ళిపోవడానికి మూటా. ముల్లె, సర్దుతుంది. తొందరపడవద్దని తల్లి బ్రతిమాలుతుంది. పైగా "పెడదారిన పడిన తండ్రీకొడుకులను కనిపెట్టుకుంటావని నీమీద ఆశ పెట్టుకున్నా" నంటుంది. ఉమ ససేమిరా వుండనంటుంది. "అవున్లే కన్నకూతురు వైతేగా వాళ్ళమీద మమకారం ఉండడానికి?" అంటుంది తల్లి. ఉమ ఆశ్చర్యంతో "ఏమిటీ నువ్వనేది?" అని అడుగుతుంది. తల్లి చెబుతుంది– నీవు నా పెంపుడు కూతురువని! తల్లీ దండ్రీ లేని అనాధను పెంచి పెద్దజేసిన ఋణం తీర్చుకోడానికి– తను జీవితాంతం తండ్రినీ, అన్ననూ కనిపెట్టి వుంటాననీ. వాళ్ళను మంచిదోవకు తీసుకురావడానికి ప్రయత్నిస్తానని ఉమ తల్లికి వాగ్దానంచేస్తుంది. ఆ మాటవిని తల్లితృప్తిగా ప్రాణాలు విడుస్తుంది.

మంజుల 'వాసు–ఉమల' పెళ్ళికి అభ్యంతరం పెడుతుంది. పెళ్ళి అయితే ఆ రౌడీలు యిద్దరూవచ్చి తన యింట్లోనే తనని అవమానిస్తారని– ససేమిరా వీల్లేదంటుంది. వాసు చెసుకొని తీరుతానంటాడు. అయితే తను యింట్లో వుండనంటుంది మంజుల. "అక్కర్లేదు. పెళ్ళి చేసుకుని నేనే వేరే కాపురం పెడతా" నంటాడు వాసు! దశావతారం సంధిగ్ధావస్థలో పడతాడు.

నేరుగా పెళ్ళి ఉమను అడుగుతాడు. ఉమ పరిస్థితి గమనించి అసలు తాను పెళ్ళి చేసుకోనంటుంది. ఆవిషయమే వాసుతో చెబు



కుంది. వాసు మంజులను నిందించి– దీనికి ప్రాయశ్చిత్తం అనుభవిస్తావని శపిస్తాడు.

తిరపతి రఘులలో మార్పేమిరాదు. చనిపోయిన సీతమ్మ ముక్కు పుడకలు తీసుకుపోయి అమ్ముకుంటారు. యింట్లో పాతసామానుకూడ అమ్ముకుంటారు. వాటితోపాటు ఉమ దిద్దటానికి తెచ్చిన SSLC ఆన్సరు పేపర్లుగూడ అమ్ముతారు. అవి పట్టుబడి– తండ్రీ కొడుకుల్ని అరెస్టు చేస్తారు. ఉమకు వుద్యోగం పోతుంది. కోర్టులో విచారించి, తండ్రీ కొడుకులకు చెరి 500 జరిమానా విధిస్తారు. అది చెల్లించక పోతే జైలు శిక్ష.

ఉమ సంకటంలో పడుతుంది. తండ్రినీ, అన్ననూ విడిపించాలి. కాటికి కాళ్ళుజాచుకున్న ముదుసలి సింహాచలాన్ని పెళ్ళిచేసుకోడానికి ఒప్పుకుని, వెయ్యిరూపాయలు తెచ్చి– అన్ననూ తండ్రినీ జైలు నుంచి విడిపిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న రఘు ఆ పెళ్ళికి ఒప్పుకోడు. చెల్లెలి జీవితం నాశన మవుతుందని మధనపడతాడు. ఉమ ఆ ముదుసలికి యిచ్చిన మాట ప్రకారం పెళ్ళి జరగాలిసిందే నంటుంది.

పెళ్లికి అన్నియేర్పాట్లు జరుగుతాయ్ పెళ్లిలో తన ముఖానికి ముసుగు వేసుకుంటానని సింహాచలం తిరపతిని కోరతాడు. అతను సరే నంటాడు– ముసుగులోఉన్న పెళ్ళికొడుకుపైకి కత్తి విసరబోతాడు రఘు. వెనకనేవున్న సింహాచలం అతని చెయ్యి పట్టుకొంటాడు. పెళ్ళికుమారుడు ఎవరోగాదు – వాసు! వివాహం జరుగుతుంది. రఘు సింహాచలానికి కృతజ్ఞత చెబుతాడు. అతనిలో మార్పువస్తుంది. రఘు కష్టపడి పనిచేసి సంపాదిస్తుంటాడు. అతనిలో మార్పుచూచి ఉమ సంతోషిస్తుంది, వాసు పైచదువులకోసం అమెరికా వెళతాడు.

మంజుల పెళ్ళిచూపులకు పెళ్ళివారు వస్తారు. మంజుల నాట్య ప్రదర్శనంలో ప్రమాదం జరిగి మంజుల కళ్ళు పోతయ్. పెళ్ళివారు తిరిగిపోతారు. ఆమె జీవిత నాశనానికి ఉమయే కారణమని అత్తగారు ఆమెను యింటినుంచి వెళ్ళగొట్టగొతుంది. తన కూతురికి ఎలా పెళ్ళి అవుతోందని ప్రశ్నిస్తుంది. అప్పుడు రఘువచ్చి తాను మంజులను

పెళ్ళాడతా నంటాడు. కాని మంజులకు అతనంటే అసహ్యంగదా! తాను ఫలానా అని ఆమెకు చెప్పవద్దని- తాను మూగవాడుగా నటిస్తానని చెబుతాడు. ఆవిషయం మంజులకు చెబుతారు. ఆమె సంతోషిస్తుంది.

మంజులకు రఘుకు పెళ్ళి జరగుతుంది. కాని- మొదటిరాత్రి గదిలో చిన్న ప్రమాదం జరిగి- తన భర్త రఘు అని మంజులకు తెలుస్తుంది- తనను అందరూ కలిసి మోసం చేశారని ఆమె ఆవేశంతో ఆత్మహత్యకు సిద్ధమవుతుంది. రఘు తనే యింట్లోనుంచి వెళ్ళిపోతానని వెళ్ళిపోతాడు.

తిరపతి వియ్యంకుని యింట్లోనే దొంగతనాలుచేస్తూ- చివరికి పట్టుబడతాడు. అతన్ని వెళ్ళగొడతారు ఉమ తన తండ్రికి డబ్బు యిస్తున్నదని అనుమానించి- గర్భవతియైన ఆమెను యింట్లోనుంచి వెళ్ళగొడుతుంది.

ఉమ ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా, ఒక ముదుసలి ఆమెను కాపాడి తన గుడిసెకు తీసుకుపోతాడు. ఆమె ప్రసవించి మగబిడ్డను కంటుంది.

మంజుల కంటివైద్యం నిమిత్తం బెంగుళూరు తీసుకుపోతారు. చెల్లెలికోసం వెతుకుతూ తిరుగుతున్న రఘు పాట మంజుల చెవినిబడుతుంది. ఆయన ఎవరోనని పిలిపిస్తుంది. రఘు ఆమెనుచూచి విస్తుపోతాడు. తాను ఎవరో బికారినని చెబుతాడు. ఆమెకు సేవజేయడానికి అక్కడే వుండిపోతాడు. తన కళ్ళు తీసుకుని, ఆమె కళ్ళు బాగుచేయమని డాక్టరును కోరతాడు. ఆమాటలు విన్న మంజుల అతడెవరో మహానుభావుడని గుర్తిస్తుంది.

మంజులకు ఆపరేషన్ జరిగి చూపు వస్తుంది. తనకు యిన్నాళ్లు సేవచేసిన మహానుభావుడు తన భర్తేనని గ్రహిస్తుంది. తన అపరాధం క్షమించమని అతని పాదాలమీద వ్రాలుతుంది. ఒకర్ని ఒకరు అర్థం చేసుకుంటూరు.

ఇంతలో ఒక పసివాని కేక వినిపిస్తుంది. అతను ప్రమాదంలో వుంటే రఘు సాహసించి అతన్ని రక్షిస్తాడు. ఆ పసివాడు ఎవరో కాదు. ఉమ కొడుకే! కొడుకుకోసం ఉమ పరుగెత్తుకొస్తుంది. అమె రికానుంచి వచ్చిన వాసుతోసహా, దశావతారం, ఆయన భార్యగూడ వస్తారు. విడిపోయి దూరమైన వాళ్ళంతా మళ్ళీ కలుసుకుంటారు. ★

★ పాటలు ★



పాట 1. రచన: కొసరాజు

నేపథ్యం: ఘంటసాల, బృందం.

రఘు : చెప్పినమాటే వినుకో - ఇది
చెప్పినమాటే వినుకో - అదే
అయినా చెబుతా వినుకో

బృందం : అరె కొయ్‌రా నాయనా కొయ్

రఘు : జోరుగ ఖర్చులు పెరుగుతువుంటే
డబ్బులు గలగల మోగునుగా
ఇది వేమన చెప్పిన వేదమురా

బృందం : ఇది కాదన్నవాడు గాడిదరా

రఘు : జోరుగ ఖర్చులు పెరుగుతువుంటే
డబ్బులు గలగల మ్రోగునురా
నూతిలో నీరు తోడుతువుంటే
నురుగులు గ్రక్కుచు వూరునురా ॥చెప్పిన॥

చిక్కినవరకూ మెక్కవలె
బీదా బిక్కికి పెట్టవలె
నాది యన్నది నాస్తియనుకొని
గుటకాయస్వాహా చెయ్యవలె ॥చెప్పిన॥

పలు రకాలుగా ఆడబొమ్మలను
భగవానుడు సృష్టించాడు

బృందం : బల్ బలేబాగ సృష్టించాడు
పౌడరు లిప్‌స్టిక్ దిద్దుదామని
పని తొందరలో మర్చారు ॥చెప్పిన॥

అరె కొయ్‌రా నాయనా -
కొయ్ కొయ్ కొయ్ -

పాట 2. రచన : అనిశెట్టి

నేపథ్యం : పి. బి. శ్రీనివాస్, ఎస్. జానకి.

అతను : కన్నులవిందౌ అందాలు – కోరికలూరే డెందాలు

ఆమె : ఎవరికోసం ఎందుకోసం

ఇరవురు : ఎదురుచూచే నీ వేళ

ఆమె : కొంటె సైగలు చేసేవూ – కొంగులాగి పిలిచేవూ

అతను : అందరాని అందమేదో – ఆశ నాలో రేపేనూ ॥కన్నుల॥

చిలిపిచూపులు చూచేవూ – సిగ్గుతో తలవంచేవూ

ఆమె : చిన్నవాని స్నేహలీల – కన్నెమనసే దోచేనూ

ఇరువురు : కన్నుల విందౌ అందాలు – కోరికలూరే డెందాలు

ఎవరికోసం ఎందుకోసం – ఎదురుచూచే నీ వేళ

పాట 3. రచన : అనిశెట్టి

నేపథ్యం : ఎస్. జానకి.

జీవనరాగం ఈ అనురాగం
మధురానంద మిదే
ఈ యిల స్వర్గ మిదే ॥జీవన॥



హృదయము నూచే స్వప్న మిదే
లోకము నేలే సత్య మిదే
సౌఖ్య మిదే సంప దదే
అమృత శాంతి యిదే ॥జీవన॥
ముసి ముసి నవ్వులు హారతులే
ముద్దుపలుకులు గీతికలే
కోరికలు కానుకలే
ప్రేమకు పూజలులే ॥జీవన॥

పాట 4. రచన : సి. నారాయణరెడ్డి



నేపథ్యం : పి. లీల.

నీజాడ కననైతిరా –
స్వామీ, నీజాడ కననైతిరా
దోరవెన్నెలలారే –
తూరుపు తెలవారే ॥నీజాడ॥
చేతిలో చెయివేసి చిరునవ్వులు దూసి
చేసిన బాసలు ఏమాయెరా
నీకోసమై వేచి జామాయెరా
బేలపైన ఏల యింత బిగువురా
పూలపైన రాలవాన తగదురా ॥నీజాడ॥
వెన్నెల నాకేమో వేడిగ తోచెనురా
తెమ్మెర బరువై వీచెనురా
మదనుడు ఇదె మంచి అదనని గమనించి
మదిలో మంటలు కురిసేనురా
ఈ బాధ ఏలాగు సైచేనురా
బేలపైన ఏల యింత బిగువురా
పూలపైన రాలవాన తగదురా ॥నీజాడ॥

పాట 5. రచన : సి. నారాయణరెడ్డి

నేపథ్యం : పి. సుశీల.

నాకు కనులు లేవు, నీవు పలుక లేవు
బ్రతుకులోని తీయదనం పంచుకోలేమూ ॥నాకు॥
రవ్వల జాబిలిలో రంగారు వెన్నెలనూ
పువ్వుల గిన్నెలలో పొంగారు తేనెలనూ
కనజాలక లోలోన కలువరింతు నేను
కనగల్గియు అనజాలక కలతపడుదు వీవు ॥నాకు॥
సన్నిధి నీవుంటే కన్నులు నాకేలా
దాపున నీవుంటే దైవము వేరేలా

నీ మది పలికే భాషను నేర్చుకొందు నేను
నీ పదముల మల్లికనై నిలిచిపోదు నేను ॥నాకు॥

పాట 6. రచన : సి. నారాయణరెడ్డి

నేపథ్యం : ఘంటసాల.

ఏవీ వెలుతురు లేవీ
నన్ను బ్రతుకు బాటలో నడిపే
వెలుతురు లేవీ ॥ఏవీ॥
తెల్లనివన్నీ పాలనుకొంటిని
తీయనిదంతా మధువను కొంటిని
చిరునవ్వుల పొరలందున
చీకటు లుంటాయని నే నెరుగలేక
బావురు మనుచుంటిని ॥ఏవీ॥
నా యనువారికే దూరమ్మైతిని
నమ్మినవారికే భారమ్మైతిని
కన్నీళ్ళను మ్రింగి అంధకారంలో క్రుంగి
కాంతి కొరకు పరితపించుచుంటిని
శాంతి కొరకు పరితపించుచుంటిని ॥ఏవీ॥

పాట 7. రచన : సి. నారాయణరెడ్డి

నేపథ్యం : పి. సుశీల.

నాకు కనులులేవు, నీవు పలుక లేవు
బ్రతుకులోని తీయదనం పంచుకోలేమూ
సన్నిధి నీవుంటే కన్నులు నాకేలా
దాపున నీవుంటే దైవము వేరేలా
నీమది పలికే భాషను నేర్చుకొందు నేను
నీపదముల మల్లికనై నిలిచిపోదు నేను –
నిలిచిపోదు నేను –



టెక్నీషియన్లు

కథ	—	ఇరా షన్ముగం
స్క్రీన్ ప్లే, పాటలు	—	డి. వి. నరసరాజు, బి. ఎ.
పాటలు	—	సి. నారాయణరెడ్డి, అనిశెట్టి, కొసరాజు.
సంగీతం	—	టి. జి. లింగప్ప
ఆర్టు	—	శెల్వరాజ్
డాన్సు	—	పి. యస్. గోపాలకృష్ణ
ఎడిటింగ్	—	డి. దేవరాజు
మేకప్	—	హరిబాబు, భద్రయ్య M. K. శ్రీనివాసులు, వీర్రాజు వి. పార్థసారధి
డ్రస్సులు	—	షన్ముగం, మణి
సౌండు	—	E. I. జీవా
ఫోటోగ్రఫీ	—	వి. రామమూర్తి
పబ్లిసిటీ	—	వనజా పబ్లిసిటీ (విజయవాడ)
స్టిల్సు	—	ఆర్. వెంకటాచారి
స్టూడియో	—	వాహినీ, విజయా అరుణాచలం స్టూడియోస్
లేబొరేటరి	—	విజయా లేబొరేటరీ
ప్రొసెసింగ్	—	ఎస్. ఆర్. రంగనాథన్

విడుదల

రాజశ్రీ పిక్చర్సు,

సికింద్రాబాద్.

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-3.


పద్మిని పిక్చర్సు
పెంపుడు కూతురు
నిర్మాత-దర్శకుడు : బి.ఆర్. పంతులు
G.H.RAO